మహదేవపూర్ : ఆర్ అండ్ బీ విశ్రాంతి భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా

అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

- నిధులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి
- మంథని నియోజకవర్గం లోని ఐదు మండలాలపై ప్రత్యేక దృష్టి
- భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా

కాటారం, జనవరి 2 : సకాలంలో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా అధికారులు కార్యాచరణతో ముందుకు సాగాలని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకొని నివేదికలు ఇవ్వాలని సూచించారు. భూపాలపల్లి జిల్లాలో ఉన్న మంథని నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కాటారంలో సీడీపీ, ఎస్‌డీఎఫ్‌డీ, డీఎంఎఫ్‌టీ, నీతి ఆయోగ్ నిధుల వినియోగంపై కాటారం, మల్హర్, మహాముత్తారం, మహదేవపూర్, పలిమెల మండలాలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2020-22 సంవత్సరాలకు చెందిన సీడీపీ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేసి ఎంబీ రికార్డులు సమర్పించాలన్నారు. ఎస్‌డీఎఫ్ కింద కాళేశ్వరం ఆలయం వద్ద చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. సర్వే నం.418, 501లో ఉన్న భూ సమస్యలు పరిష్కరించేందుకు త్వరలో 200 మంది రైతులకు పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఆర్డీవో నారాయణ, మహాముత్తారం, మహదేవపూర్, మల్హర్ జడ్పీటీసీలు శారద, అరుణ, కమల, ఎంపీపీలు రాణిబాయి, మల్హల్‌రావు, సీపీవో సామ్యూల్, తహసీల్దార్ నాగరాజు, ప్రత్యేకాధికారి సంజీవ రావు, పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

విశ్రాంతి భవనాల పరిశీలన

మహదేవపూర్ : మండల కేంద్రంలోని ఇరిగేషన్, ఆర్ అండ్ బీ విశ్రాంతి భవనాలను మంగళవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించారు. భవనాల్లోని గదులు, విద్యుత్, తాగునీరు, ఇతర వసతులను తనిఖీ చేశారు. భవనాల మరమ్మతుకు అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీపీ బన్సోడ రాణిబాయి, జడ్పీటీసీ గుడాల అరుణాశ్రీనివాస్, ఎంపీడీవో రవీంద్రనాథ్, ఎంపీవో ప్రసాద్, డీఈఈ సాయిలు, పంచాయతీ రాజ్ ఏఈ రవీందర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వినయ్, పలు శాఖల అధికారులున్నారు.

పీహెచ్‌సీని అందుబాటులోకి తేవాలి

పలిమెల : పలిమెలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించి పేదలకు వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులకు సూచించారు. మంగళవారం పలిమెల మండల కేంద్రంతో పాటు పంకెన గ్రామాల్లో కలెక్టర్ పర్యటించారు. పీహెచ్‌సీ కోసం మండల కేంద్రంలోని గ్రామకంఠంలో ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలించారు. రూ.70 లక్షలతో మండల కార్యాలయాల కాంప్లెక్స్ నిర్మిస్తామన్నారు. అనంతరం పంకెనలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పదో తరగతి విద్యార్థినులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ, డీఎంహెచ్‌వో మధుసూదన్, డీఈవో రాంకుమార్, తహసీల్దార్ హేమ, ఎంపీడీవో ప్రకాశ్‌రెడ్డి, ఏపీవో సునీత, ఎంపీపీ కుర్సం బుచ్చక్క, పలిమెల, పంకెన సర్పంచ్‌లు జవ్వాజి పుష్పలత, బొచ్చు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

- అర్హులకు ఆరు గ్యారెంటీలు అందజేస్తాం
- భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు

చిట్యాల : చల్లగరిగెలో దరఖాస్తును స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణరావు

కృష్ణకాలనీ/చిట్యాల/మొగుళ్లపల్లి, జనవరి 2 : శాసన సభ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు సెగ్గంపల్లి, చిట్యాల మండలం చల్లగరిగె, నవాబుపేట, వెంకటేశ్వరపల్లి, మొగుళ్ల పల్లి మండలం ఆకినపల్లిలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి దరఖాస్తులు స్వీకరించారు. వెంకటేశ్వరపల్లిలో నిత్యావసర కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని, రాష్ట్ర సంపదను ప్రజలకు పంచి పెడతామని, నిరుపేదలకు రూ. 6 లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థిక స్థితిగతులు, జీవన ప్రమాణాలను మెరుగు పరచడమే ప్రభుత్వ కర్తవ్యం అన్నారు. ఆరు గ్యారెంటీల కోసం ఎవరైనా లంచం అడిగితే తనకు సమాచారం ఇవ్వాలని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటానన్నారు.

ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంక టేశ్వర్లు, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్ గౌడ్, చిట్యాల ఎంపీపీ దావు వినోదా వీరారెడ్డి, మొగుళ్లపల్లి తహసీల్దార్ సునీత, ఎంపీడీవో కృష్ణవేణి, సర్పంచ్‌లు కర్రె మంజుల, నందికొండ కవిత, మెట్టు వనమాల, కాంగ్రెస్ నాయకులు క్యాత రాజు సాంబమూర్తి, బుర్ర కొమురయ్య, బొతు విజయ్ కుమార్, బెంబడి సురేష్, పిప్పాల రాజేందర్, దుర్గం రవి, దుర్గం శ్రీకాంత్, నరేశ్, మధువంశీకృష్ణ, గూట్ల తిరుపతి, కటంగూరి రాంనర్సింహారెడ్డి, పోల్నేని లింగారావు, ఎర్రబెల్లి పున్నంచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు. కాగా, మొగుళ్లపల్లి మండల వ్యాప్తంగా 38 మంది లబ్ధదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.

సతికి బదులు పతి పెత్తనం

ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో మహిళా ప్రజా ప్రతినిధుల భర్తల పెత్తనం కనిపిస్తున్నది. ఇందుకు మంగళవారం భూపాలపల్లి మున్సిపాలిటీ 1వ వార్డు సెగ్గంపల్లిలో జరిగిన ప్రజా పాలన ప్రారంభ కార్యక్రమం ఉదాహరణగా నిలుస్తున్నది. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరైన కార్యక్రమ వేదిక పైకి అధికారులు, కౌన్సిలర్లను నిర్వాహకులు ఆహ్వానించగా, 19వ వార్డు కౌన్సిలర్ కురిమిళ్ల రజిత భర్త శ్రీనివాస్ వచ్చి కూర్చోవడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరూ అభ్యంతరం చెప్పకపోవడంతో కార్యక్రమం ముగిసేంత వరకు వేదికపైనే కూర్చున్నారు. దీంతో సతులకు బదులుగా పతులు పెత్తనం చెలాయిస్తున్నారని అక్కడకు వచ్చిన ప్రజలు చర్చించుకోవడం కనిపించింది.

కిచెన్ షెడ్లను అందుబాటులోకి తేవాలి

ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

గోవిందరావుపేట: నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

గోవిందరావుపేట, జనవరి 2 : మేడారం భక్తుల సౌకర్యార్థం నిర్మించిన కిచెన్ షెడ్ల తుది దశ పనులు వారం రోజుల్లో పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె ఇంచర్ల, చల్వాయి గ్రామాల్లో నిర్మిస్తున్న కిచెన్ షెడ్లను ఐటీడీఏ పీవో అంకిత్‌తో కలిసి సందర్శించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ జిల్లాకు వచ్చే పర్యాటకులతో పాటు మేడారం భక్తుల సౌకర్యార్థం అప్పటి కేసీఆర్ ప్రభుత్వం కిచెన్ షెడ్ల నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. మహా జాతర సమీపిస్తున్నందున పనులు పూర్తి చేసి 7వ తేదీలోపు భక్తులకు అందుబాటులోకి తేవాలన్నారు. ఆమె వెంట ఐటీడీఏ ఈఈ హేమలత, కాంట్రాక్టర్లు, అధికారులు ఉన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి : కలెక్టర్

ములుగురూరల్ : జిల్లాలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఐటీడీఏ పీవో అంకిత్, అదనపు కలెక్టర్ శ్రీజ, జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, పాలనాధికారులు మంగళవారం కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని ఇండ్లు, కార్యాలయాలు, మార్కెట్‌లో తగ్గించాలన్నారు. మేడారం జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు.

ప్రతి దరఖాస్తును స్వీకరించాలి

అదనపు కలెక్టర్లు శ్రీజ, వేణుగోపాల్

గోవిందరావుపేట/ ములుగు రూరల్, జనవరి 2 : సంక్షేమ పథకాలను వర్తింపజేసేందుకు నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభల్లో ప్రజలు అందించే అన్ని రకాల దరఖాస్తులను అధికారులు స్వీకరించాలని అదనపు కలెక్టర్లు శ్రీజ, డీ వేణుగోపాల్ అన్నారు. మంగళవారం శ్రీజ గోవిందరావుపేట మండలం పస్రా, వేణుగోపాల్ ములుగు మండలంలోని మల్లంపల్లి, అబ్బాపూర్, బండారుపల్లి, ములుగు జీపీల్లో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడం కోసం ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రేషన్ కార్డు లేని వారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చునని, దరఖాస్తు ఫారాలను తప్పులు లేకుండా నింపి అధికారులకు అందజేయాలని సూచించారు. ఫాంలో నిర్దేశించిన వివిధ పథకాలతో పాటు ఇతర అంశాలపై కూడా ప్రజలు దరఖాస్తులు ఇస్తే అధికారులు తప్పని సరిగా స్వీకరించి రశీదును అందించాలని అన్నారు. ములుగులో ప్రత్యేక అధికారులు రమాదేవి, లక్ష్మణ్, విజయ్‌భాస్కర్, ఎక్బాల్ హుస్సేన్ పాల్గొన్నారు. అలాగే జంగాలపల్లిలో డీఆర్‌డీఏ న్యాక్ ద్వారా నిర్వహిస్తున్న కుట్టు మిషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ శ్రీజ సందర్శించారు. మహిళలకు అందిస్తున్న శిక్షణపై ఆరా తీశారు.

అయోధ్య రాముడి అక్షింతలతో శోభాయాత్ర

టేకుమట్ల : శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

టేకుమట్ల/వాజేడు/వెంకటాపూర్, జనవరి 2 : శ్రీ రామ జన్మభూమి అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలతో మంగళవారం భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని బూర్నపల్లి, పండిపల్లి, ఆరెపల్లి, రామకృష్ణాపూర్(టీ), ఆశిరెడ్డిపల్లి, కుందనపల్లి, బండపల్లి గ్రామాల్లో శోభాయాత్ర (ఊరేగింపు) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లోని ఇంటింటికీ అంక్షింతలను అందజేశారు. కార్యక్రమంలో నేరేళ్ల రామకృష్ణ గౌడ్, శ్రీదేవి, సురేశ్, సమ్మెట ఐలయ్య, కృష్ణా రావు, చంద్రమౌలి, మహేందర్, రాజేందర్, ఓం నారాయణ, రాజయ్య, ప్రజలు పాల్గొన్నారు. అలాగే ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరుకు చేరుకున్న అక్షింతలతో గ్రామస్తులు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్థానిక రామాలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారి రంగు నర్సింహాచారి, బొల్లె ఆదినారాయణ, సోమిడి నర్సింహారావు, సుంకె వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే వెంకటాపూర్ మండలంలోని పాలంపేట, ఎల్లారెడ్డిపల్లికి అక్షింతలు మంగళవారం చేరుకోగా, ఆయా గ్రామాల హనుమాన్, శ్రీరామ భక్తులు రామప్ప, పాలంపేట ప్రసన్నాంజనేయస్వామి, ఎల్లారెడ్డిపల్లి హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించారు. సర్పంచ్ డోలి రజితాశ్రీనివాస్, అర్చకులు డింగరి పురుషోత్త మాచార్యులు, హరీశ్‌శర్మ, ఉమాశంకర్, ముడుంబా రఘునాథచార్యులు, కొలనుపాక శివుడు, ఆలయ చైర్మన్ భాస్కర్, చింతిరెడ్డి రమణారెడ్డి, పల్నాటి రమేశ్ ఆధ్వర్యంలో శోభాయాత్రను నిర్వహించారు.

కార్యక్రమంలో బేతి సతీశ్, ఆకిరెడ్డి వెంకట రామ్మోహన్‌రావు, ఎలగొండ మార్కండేయ, కన్నా రాజేందర్, ఎలగొండ రాజయ్య, యిమ్మడి రమణయ్య, సాంబశివుడు, వెంకట్రాజు, రాజేందర్, తిరుపతి, మార్కండేయ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా పాలన'కు జనం బారులు

- పెద్ద ఎత్తున దరఖాస్తుల సమర్పణ
- స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు
- పర్యవేక్షించిన ప్రత్యేకాధికారులు

ఏటూరునాగారం : మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కౌంటర్లు

కాటారం : దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ నాలుగో రోజైన మంగళవారం భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో కొనసాగింది. పెద్ద ఎత్తున ప్రజలు కౌంటర్ల వద్ద బారులు తీరి దరఖాస్తులను సమర్పించారు. ఇందులో భాగంగా ప్రజాపాలనను ప్రజలు వినియోగించుకోవాలని భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల ప్రత్యేకాధికారి, డీఎల్‌పీవో సుధీర్‌కుమార్ సూచించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంతో పాటు బొమ్మాపూర్, బ్రాహ్మణపల్లి, ఎడపల్లి, బెగ్లూర్ గ్రామాల్లో కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎంపీడీవో రవీంద్రనాథ్‌తో కలిసి పరిశీలించారు. వారి వెంట ఎంపీవో ప్రసాద్, సర్పంచ్‌లు చిన్న మల్లయ్య, ఓడేటి పద్మా రవీందర్‌రెడ్డి, నరసింగారావు, జీపీ కార్యదర్శులు అంగోత్ సమ్మయ్య, దామోదర్‌రెడ్డి, రాజు తదితరులున్నారు. అలాగే కాళేశ్వరం, కన్నెపల్లి, మద్దులపల్లి, అన్నారం, పలుగులలో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మల్హర్ మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో నాలుగో రోజైన మంగళవారం దరఖాస్తుల స్వీకరణ కొనసాగింది. ఇప్పటి వరకు ప్రజలకు అవగాహన లేకపోవడంతో దరఖాస్తు సమర్పించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. రేషన్ కార్డు కోసం తెల్ల పేపర్‌పై వివరాలు రాసి అర్జీ పెట్టుకోవచ్చని అధికారులు తెలుపుతున్నా జిరాక్స్ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. టేకుమట్ల మండలంలోని ఆయా గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ కొనసాగగా, ప్రత్యేకాధికారి శైలజ, ఎంపీడీవో అనిత, తహసీల్దార్ మంజుల, ఎంపీవో సురేశ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు. మహాముత్తారం మండలంలోని కనుకునూర్‌లో ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, మాదారంలో ఎంపీవో శ్రీనివాసరావు, కొర్లకుంటలో తహసీల్దార్ శ్రీనివాసరావు, గండికామారంలో పంచాయతీ రాజ్ ఏఈ రమేశ్‌బాబు, పెగడపల్లిలో ఏపీవో కల్వల సతీశ్‌కుమార్ దరఖాస్తులను స్వీకరించారు. పలు గ్రామాలను మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్‌రావు, జడ్పీటీసీ లింగమల్ల శారద సందర్శించి దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. రేగొండ, గోరీకొత్తపల్లి మండల కేంద్రాలతో పాటు రామాన్నగూడెం, దమ్మన్నపేట, దుంపిల్లపల్లె, రూపిరెడ్డిపల్లె గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. ఇప్పటి వరకు 7,984 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణను ఎంపీడీవో సురేందర్ గౌడ్, తహసీల్దార్ సత్యనారాయణ, ఏపీవో వాసుదేవరెడ్డి, ఏఈ సతీశ్‌బాబు, రవికుమార్ పర్యవేక్షిస్తున్నారు. అలాగే కాటారం మండలంలోని కాటారం, రేగులగూడెం, చిద్నెపల్లి, గుండ్రాత్‌పల్లి, అంకుసాపూర్, జాదురావుపేట గ్రామాల్లో ఎంపీడీవో శంకర్ నాయక్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీవో ఉపేంద్రయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రమేశ్, ఏఈ రాజశేఖర్, ఏపీవో రామకృష్ణ ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించగా, ప్రత్యేకాధికారి సంజీవరావు పర్యవేక్షించారు. సర్పంచ్‌లు తోట రాధమ్మ, రాహుల్, సుమలత, రాజమౌలి, రాజయ్య, డీటీ రామ్మోహన్, షగీర్ ఖాన్, కృష్ణవేణి, నవ్యశ్రీ, దేవేందర్, సాయికృష్ణ తదితరులు ఉన్నారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని రొయ్యూరు, షాపల్లి, ఏటూరునాగారంలో మంగళవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టారు. మండల కేంద్రంలో అత్యధిక కుటుంబాలు ఉండడంతో మూడు రోజుల పాటు ఇక్కడ ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించే విధంగా నిర్ణయించినట్లు ఎంపీడీవో కుమార్ తెలిపారు. ఏటూరునాగారం పంచాయతీ పరిధిలో 28, రెండు జనరల్, ఐదు హెల్ప్ డెస్క్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఏటూరునాగారం పంచాయతీ పరిధిలో 2,995 ఇండ్లు ఉండగా 5,200 వరకు దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ సృజన్ కుమార్ తెలిపారు. అలాగే స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సెంటర్ వద్ద కళాకారులు రాగుల శంకర్, రహీమొద్దీన్, రేల విజయ్‌కుమార్, బోడ కిషన్, తిరుపతి, గొల్కొండ, నరేశ్, రాము, సామ్రాజ్యం, శోభ బృందం కళాజాత కార్యక్రమాన్ని చేపట్టారు. మంగపేట మండలం చెరుపల్లి, నర్సింహసాగర్, కమలాపురం, బోరు నర్సాపూర్ గ్రామాల్లో మంగళవారం ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి తుల రవి, ఎంపీడీవో శ్రీధర్, తహసీల్దార్ వీరస్వామి, ఎంపీవో మమత పాల్గొన్నారు. గోవిందరావుపేట మండలం చల్వాయి, పస్రా, రాంనగర్, లక్ష్మీపురం గ్రామాల్లో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. చల్వాయిలో ఎస్పీ గౌష్‌ఆలం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. డీపీవో వెంకయ్య, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ అల్లం రాజ్‌కుమార్, ఎంపీవో సాజిదాబేగం, ఆర్ఐలు రాజేందర్, సుధాకర్ పాల్గొన్నారు. వెంకటాపురం (నూగూరు) మండలంలో నిర్వహించిన ప్రజా పాలనలో వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, మండల స్పెషల్ ఆఫీసర్ అరవిందర్‌కుమార్ రెడ్డి, తహసీల్దార్ సరికొమ్ముల సమ్మయ్య, ఎంపీడీవో అడూరి బాబు, ఎంపీవో హనుమంతరావు పాల్గొన్నారు. వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తులు 366, జనరల్ 199, నల్లగుంటలో 750, జనరల్ 155, బూర్గుపేటలో 519, జనరల్ 35. రామంజాపూర్‌లో 497, జనరల్ 91 దరఖాస్తులు స్వీకరించినట్లు మండల ప్రత్యేక అధికారి, జిల్లా మత్స్యశాఖ అధికారి పిల్లి శ్రీపతి తెలిపారు. ఆయా గ్రామాల్లో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ శివకుమార్, ఎస్సై చల్లా రాజు, సర్పంచ్‌లు మండల సురితాశ్రీధర్‌రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నాక్లయింట్ శ్రీమతి కొండా @ కోమటి సృజన, W/o కొండా హనుమాన్ ప్రసాద్, జ్యోతి రెసిడెన్సీ, కాకతీయ కాలనీ, హనుమకొండ గారి తండ్రి గారైన కోమటి వీరస్వామి, S/o సమ్మయ్య, గ్రా॥ & మం॥ శాయంపేట, జి॥ హన్మకొండ వాస్తవ్యులు వయోభారం తీవ్రమైన అనారోగ్య సమస్యలతో అపసానదశలో ఉన్నాడు.

ఎవరైన నా క్లయింటు తండ్రి కోమటి వీరస్వామి గారితో ఏమైనా లావాదేవిలు, క్లయిమ్‌లు, లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల నేటి నుండి (7) రోజులో క్రింది అడ్రస్సు వారికి లిఖిత పూర్వకముగా తగు సాక్ష్యాధారాలతో తెలియజేయగలరు. లేని యెడల ఎవ్వరికి ఎలాంటి లావాదేవిలు, ఆక్షేపణలు, క్లయిమ్‌లు గాని లేవని భావించి భవిష్యత్తులో ఏకైక వారసురాలిగా నా క్లయింట్ తీసుకునేదే తుది నిర్ణయముగా భావించాల్సి వస్తుందని ఇందుమూలముగా తెలియజేయునైది.

సం/- **మేరుగు శ్రీనివాస్** అడ్వకేట్
ఇ.నెం. 3-570/1, వెల్లంపల్లి రోడ్, పరకాల, జి॥ హనుమకొండ.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★**త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు** వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024. NT-319403-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618
9182777213 WARANAGAL
9182777556
9182777557
9182777558 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777554 JANGAON
9182777565

విద్యార్థికి ల్యాప్‌టాప్ అందిస్తున్న ఉపాధ్యాయులు

ఐఐటీ విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేత

ములుగురూరల్, జనవరి 2 : మండలంలోని అబ్బాపురం పాఠశాలలో చదివి ప్రస్తుతం భువనేశ్వర్ ఐఐటీలో సీటు పొందిన కల్వల యువరాజుకు డీఎన్ఆర్ ట్రస్ట్ వారు సమకూర్చిన ల్యాప్‌టాప్‌ను మంగళవారం ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో అందించారు. అలాగే గణిత ఉపాధ్యాయుడు కందాల రామయ్యకు సైతం ట్రస్ట్ వారు సమకూర్చిన ల్యాప్‌టాప్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, డీఎన్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ప్రతాప్‌రెడ్డి, గ్రామస్తులు గండి కుమార్, భద్రయ్య, ఆకుతోట చంద్రమౌళి, పర మేశ్ పాల్గొన్నారు.

నూతనోత్సాహంతో పనిచేయాలి

భూపాలపల్లి రూరల్, జనవరి 2 : ఉద్యోగలందరూ నూతనోత్సాహంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను అభివృద్ధి దిశగా నడిపించాలని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు బూరుగు రవి ఆధ్వర్యంలో ఉద్యోగులు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాను అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలన్నారు. ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దశరథ రామారావు, కేంద్ర నాయకులు జ్ఞానేశ్వర్ సింగ్, ఉపాధ్యక్షులు అలివేలు, గౌసుద్దీన్, వేణు, సహాయ కార్యదర్శి భార్గవ్, ప్రవీణ్‌కుమార్, సుజాత, భాస్కరాచారి, కిరణ్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

కొంగాల జీపీలో వైద్య శిబిరం

వాజేడు, జనవరి 2 : మండలంలోని కొంగాల గ్రామ పంచాయతీలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా పెనుగోలు, కొంగాల, జగన్నాథపురం గ్రామస్తులకు వైద్యాధికారి మధుకర్ పరీక్షలు నిర్వహించారు. దగ్గు, జలుబు, జ్వరం ఉన్న వారు తప్పనిసరిగా మాస్కు ధరించాలని సూచించారు. బాలింతలు, గర్భిణులను పరీక్షించి మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యాలం శివరామకృష్ణంరాజు, ఉప సర్పంచ్ సాంబ శివరావు, కార్యదర్శి వీరసింగ్, హెల్త్ సూపర్ వైజర్ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్వర్లు, ఏఎన్ఏం ఛాయాదేవి పాల్గొన్నారు.

శాంతి భద్రతలను పరిరక్షించాలి

మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, జనవరి 2 : శాంతి భద్రతల పరిరక్షణకు డిస్ట్రిక్ట్ గార్డ్ పోలీస్ సిబ్బంది కృషి చేయాలని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం పోలీసు దర్బార్ నిర్వహించగా, ఎస్పీ హాజరై సిబ్బంది సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది పరిస్థితులకు అనుగుణంగా వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకొని క్రమ శిక్షణతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ నరేశ్‌కుమార్, ఏఆర్ ఏఎస్పీ శ్రీనివాస్, పోలీస్ అధికారులు సూర్యప్రకాష్, రాజేశ్వర్‌రావు, రత్నం, శ్రీకాంత్, ప్రదీప